ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 సంచిక: 317 పేజీలు: 5 వెల: రూ.3/- బుధవారం 25 ఫిబ్రవరి 2026 ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# రాజకీయ జీవితం కొనసాగిస్తా

## వ్యక్తిగత లైఫ్ కోసం బయటకు రాలేదు.. మల్లా రాజిరెడ్డి స్పష్టీకరణ

## డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు

## దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి

## మావోయిస్టు నేతలు అజ్ఞాతం వీడటంతో ముగిసిన దండకారణ్య పోరు



**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత ఉదయం)**

పరేషన్ కగార్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణలో మావోయిస్ట్ ఉద్యమం దాదాపు ముగిసింది. మావోయిస్ట్ ఉద్యమంలో కీలకంగా ఉన్న అగ్రనేతలు దేవ్‌జీ అలియాస్ తిప్పిరితిరుపతి, మల్లా రాజిరెడ్డి, చొక్కారావు అలియాస్ దామోదర్, నున్నె నరసింహారెడ్డి పోలీసుల ముందు లొంగిపోయారు. కీలక నేతలతో పాటు మరో 15 మంది మావోయిస్టులు లొంగిపోయారు. తెలంగాణలో ప్రారంభమైన మావోయిస్ట్ ఉద్యమం..తెలంగాణలోనే చివరి దశకు చేరిందన్నారు డీజీపీ శివధర్‌రెడ్డి. 2019 నుంచి మావోయిస్టు పార్టీలో రిక్రూట్‌మెంట్ లేదని.. కొందరు రిక్రూట్ అయినా బయటికి వచ్చేశారని చెప్పారు. రాష్ట్రానికి చెందిన వాళ్లు 11 మంది మాత్రమే ఇంకా మావోయిస్ట్ ఉద్యమంలో ఉన్నారని.. వాళ్లు కూడా అజ్ఞాతం వీడి లొంగిపోవాలని పిలుపునిచ్చారు. 1983లో మావోయిస్ట్ పార్టీలో చేరిన దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి.. 43 ఏళ్ల తర్వాత అజ్ఞాతం వీడారు. మావోయిస్ట్ సెంట్రల్ కమిటీ మెంబర్‌గా పనిచేస్తున్న దేవ్‌జీ అనారోగ్యం కారణంగా జనజీవితంలోకి వచ్చానని చెప్పారు. గత రెండేళ్లలో మొత్తం 591 మంది మావోయిస్ట్‌లు ఉద్యమాన్ని వీడి జన జీవన స్రవంతిలోకి వచ్చారు. తమ పిలుపు మేరకు జన జీవన స్రవంతిలోకి వచ్చిన మావోయిస్టుల హక్కుల కాపాడేందుకు ప్రయత్నిస్తామని..అవసరమైతే వారి ప్రాణాలకు తమ ప్రాణాలు అడ్డు వేస్తామని డీజీపీ స్పష్టంచేశారు. తాను వ్యక్తిగత జీవితం కోసం ఉద్యమం నుండి బయటకు రాలేదని.. ఇకపై రాజకీయ జీవితం కొనసాగిస్తానని ..మిగతా 2లో



# బాల్క సుమన్‌ను పరామర్శించిన కేటీఆర్

## ఆ వెయ్యి కోట్లు నీ అయ్య సొమ్మా

## ...అని ముఖ్యమంత్రిని ప్రశ్నించిన కేటీఆర్

## గాంధీ కుటుంబానికి వేల కోట్లు పంపుతున్నారని

## రేవంత్ సర్కార్‌పై ఆరోపణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత ఉదయం)**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో పాలనను పూర్తిగా గాలికొదిలేసి, దోపిడీయే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తోందని, తెలంగాణ ప్రజల సొమ్మును ఢిల్లీలోని గాంధీ కుటుంబానికి తరలిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా సమస్యలపై కాకుండా, రేవంత్ రెడ్డి గాంధీ ..మిగతా 2లో

# తిరుమల లడ్డూ కల్తీ అంశంపై అసెంబ్లీలో హైవోల్టేజ్ చర్చ

## శ్రీవారి సన్నిధిలో మహాపచారం


## ఎన్డీడీబీ రిపోర్టు వచ్చినా తొక్కిపెట్టారు

## తప్పు చేస్తే చర్యలు తప్పవు

## సీఎం చంద్రబాబు ఘాటు వ్యాఖ్యలు

**అమరావతి ఫిబ్రవరి 24 (ప్రభాత ఉదయం)**

అసెంబ్లీ తొమ్మిదవ రోజు మంగళవారం 'కల్తీ నెయ్యి' సెగలు పుట్టించింది. కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న తిరుమల లడ్డూ కల్తీ అంశంపై శాసనసభలో హై-వోల్టేజ్ క్రియేట్ చేసింది. ఒకవైపు భక్తుల సెంటిమెంట్.. మరోవైపు వ్యాపార భాగస్వామ్యాల చుట్టూ తిరుగుతున్న ఆరోపణల నేపథ్యంలో.. అసెంబ్లీలో సుదీర్ఘ



చర్చ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. చివరగా దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. తిరుమల లడ్డూ తయారీలో నెయ్యి నాణ్యతపై తలెత్తిన వివాదం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు ఇదే అంశంపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చకు దారి తీసింది. మంగళవారం శాసనసభలో జీరో అవర్ రద్దు చేసి కల్తీ నెయ్యిపై సుదీర్ఘంగా చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఉదయం పదిన్నర నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు చర్చ కొనసాగింది. నెయ్యి వ్యవహారంపై 10 మంది కూటమి ఎమ్మెల్యేలు మాట్లాడారు. అసెంబ్లీలో తిరుమల లడ్డూ అంశంపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాధానం ఇచ్చారు. తిరుమల కల్తీ నెయ్యి కేసులో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. కోట్లాది మంది మత విశ్వాసాలకు విఘాతం కలిగించేలా చేసిన గత వైసీపీ పాలకుల తీరుని ఎండగట్టారు. ఎవరికి ..మిగతా 2లో




# కేరళ.. ఇక కేరళం

## రాష్ట్ర పేరు మార్పునకు ఓకే

## ఆమోదించిన కేంద్ర కేబినెట్

## రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్

2



## 14 ఏళ్లు దాటిన అమ్మాయిలకు

# ఫ్రీ క్యాన్సర్ వ్యాక్సిన్

## 2030 నాటికి క్యాన్సర్ ఫ్రీ లక్ష్యం

## కేంద్ర క్యాబినెట్ లో కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 (ప్రభాత ఉదయం)**

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించాలని నిర్ణయం తీసుకుంది. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఆరోగ్య కేంద్రాల ద్వారా వీటిని పంపిణీ చేయనుంది. 14 ఏళ్లు దాటిన బాలికలకు ఈ టీకాకు ఉచితంగా వేయనున్నారు. నాలుగు రకాల గర్భాశయ క్యాన్సర్లను నివారించే సామర్థ్యం ఈ వ్యాక్సిన్‌కు ఉంటుందని ఆరోగ్యశాఖ చెబుతోంది. దీనిని బాలికలందరికీ అందించడం ద్వారా భవిష్యత్తుల్లో ఏ ఒక్కరూ గర్భాశయ ముఖద్వార ..మిగతా 2లో

## కుమ్మెర ఘటనపై మెజిస్ట్రేరియల్

# విచారణ జరిపించాలి

## రాష్ట్రంలో పరిపాలనపై పట్టు కోల్పోయిన ముఖ్యమంత్రి

## ఎమ్మెల్యేల చేతుల్లోనే పోలీస్ యంత్రాంగం

## ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలో పరిపాలనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుకోల్పోయారని, పోలీస్ యంత్రాంగం స్థానిక ఎమ్మెల్యేల చేతుల్లో కొనసాగుతున్నదని రాష్ట్రంలో ఇటీవల కాలంలో జరిగిన అనేక ఘటనలు ఇందుకు నిదర్శనమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ఆరోపించారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని ప్రవేట్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర జిల్లా నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. కుమ్మెర జాతర ఘటన అత్యంత దురదృష్టకరమని రెండు నెలల చిన్నారి మృతి చెందడం దిగ్భ్రాంతి కరమైన ఘటనని పేర్కొన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే బాధితులను పరామర్శించి ఘటన గురించి . ..మిగతా 2లో





## ఒకే కుటుంబంలో

# ముగ్గురు ఆత్మహత్య

## అంబర్‌పేట్‌లో విషాదం

2

ఉరి వేసుకుని భార్యాభర్త, మణికట్టు కోసుకుని కొడుకు బలవన్మరణం

హోటల్ నిర్వహణలో నష్టాలతో అప్పులపాలైన యజమాని

ఆర్థిక ఇబ్బందులే ఆత్మహత్యలకు కారణమని అనుమానం

# రాజకీయ జీవితం కొనసాగిస్తా

మొదటి పేజీ తరువాయి...

స్పష్టం చేశారు. పార్లమెంటరీ సిస్టంలోకి వెళ్లాలనేది తన ఉద్దేశం కాదన్నారు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రాం.

**లొంగిపోయిన అగ్రనేతలు వీరే..**

1. తిప్పరి తిరుపతి అలియాస్ దేవూజీ (62): పొలిట్‌బ్యూరో సభ్యుడు , సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఇన్‌చార్జ్. గత 44 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నారు. పార్టీ అధికార ప్రతినిధి 'అభయ్'గా ఈయనే వ్యవహరిస్తున్నారు.
2. మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ (76): సెంట్రల్ కమిటీ సభ్యుడు. గత 46 ఏళ్లుగా పార్టీలో కొనసాగుతున్నారు.
3. బడే చొక్కారావు అలియాస్ దామోదర్ (47): తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి. 28 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉంటూ రాష్ట్రంలో పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారు.
4. నూనె నరసింహారెడ్డి అలియాస్ గంగన్న (62): రాష్ట్ర కమిటీ సభ్యుడు . 36 ఏళ్లుగా పార్టీలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.



# 14 ఏళ్లు దాటిన అమ్మాయిలకు ఫ్రీ క్యాన్సర్ వ్యాక్సిన్

మొదటి పేజీ తరువాయి...

క్యాన్సర్ బారిన పడకుండా అడ్డుకోవచ్చు. ఆ క్యాన్సర్‌కు కారణమయ్యే హెచ్‌పీవీ టైప్ 16,18, 6,11 రకాల నుంచి రక్షణ కల్పిస్తోంది. దీనిని హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్‌గా పిలుస్తారు. 2030 నాటికి భారత్‌లో మహిళలెవ్వరూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారిన పడకుండా నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా దేశవ్యాప్తంగా భారీ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల సర్వైకల్ క్యాన్సర్ బారిన పడకుండా ఉంటారు. దీని వల్ల భారత్‌లో కేన్సర్ ముప్పు తగ్గుతుంది. 30 ఏళ్లలోపు మహిళలు ఈ టీకాను తీసుకోవడం వల్ల క్యాన్సర్ బారిన భవిష్యతులో పడే అవకాశం తక్కువగా ఉంటుందని అంతర్జాతీయ పరిశోధనల్లో వెల్లడైంది. ప్రస్తుతం దేశంలో తమిళనాడులో 14 ఏళ్ల బాలికలందరికీ హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించారు. దేశంలో బాలికలందరికీ వ్యాక్సిన్ అందించిన తొలి రాష్ట్రంగా తమిళనాడు నిలిచింది. ఇక తెలంగాణలో కూడా ఈ వ్యాక్సిన్ అందించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల శ్రీకారం చుట్టింది. తెలంగాణలో కూడా సర్వైకల్ క్యాన్సర్ బారిన ఎక్కువమంది పడుతున్నారు. దీంతో కట్టడి చేసేందుకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.

**ఒక దోసుతో పూర్తి రక్షణ**

ఒక హెచ్‌పీవీ వ్యాక్సిన్ డోస్‌తో పూర్తి స్థాయిలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి బయటపడవచ్చని పరిశోధనల్లో తేలింది. దీంతో ఒక డోసు వేయించుకున్నా సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచంలో సర్వైకల్ క్యాన్సర్ బారిన పడుతున్న మహిళలకు సంబంధించి చైనా తొలి స్థానంలో ఉండగా.. ఆ తర్వాత రెండో స్థానంలో ఉంది. ఇక మూడో స్థానంలో భారత్ కొనసాగుతోంది. ప్రపంచవ్యాప్తంగా 2 కోట్ల మంది క్యాన్సర్ బారిన పడుతుండగా.. ఇండియాలో ఈ సంఖ్య 15 లక్షలుగా ఉంది. ఇక 2040 నాటికి 20 లక్షలకు చేరుకోవచ్చనే అంచనాలు ఉన్నాయి. దీంతో భవిష్యత్తులో భారత్‌లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారి నుంచి మహిళలను కాపాడేందుకు కేంద్రం ఉచితంగా వ్యాక్సినేషన్ ఇవ్వాలని నిర్ణయించింది.

# తిరుమల లడ్డూ కల్తీ అంశంపై అసెంబ్లీలో హైవోల్టేజ్ చర్చ

మొదటి పేజీ తరువాయి...

ఏ బాధ వచ్చినా వేంకటేశ్వరస్వామిని మొక్కుకుని ఆయనతో చెప్పుకుంటాం. అలాంటిది ఆయన సన్నిధిలోనే అపచారం జరగడం దారుమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2019-24 మధ్య చాలా సార్లు వేంకటేశ్వర స్వామికి జరిగిన అపచారం పట్ల ఆవేదన చెందామన్నారు. ఎన్నో ఆందోళలనలు కూడా చేశామని తెలిపారు. వేంకటేశ్వరస్వామికి అన్యాయం జరగుతోంది, దేవాలయాలపై దాడులు జురుగునత్నాయని పోరాడితే కేసులు పెట్టి వేధించారని గుర్తు చేశారు. అందులో నేనూ బాధితుడిన్నే.. రామతీర్థంలో రాముడి తల నరికారని అక్కడికి వెళ్తే నాపైనా కేసుల పెట్టారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం అయ్యాక మొదటి సంతకం ప్రిన్సిపల్ సెక్రటరీ నియామకం కోసం, రెండోది టీటీడీ ఈవో నియామక దస్త్రంపై చేశానని సీఎం చంద్రబాబు తెలిపారు. నెయ్యి అంశంపై ఎన్డీడీబీ రిపోర్టు నుంచి వచ్చినదాన్ని బట్టే ఎన్డీయే సమావేశంలో వివరించానన్నారు. తప్పు చేస్తే చర్యలు తప్పవని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. అంతకు ముందు టీటీడీ బోర్డు సభ్యుడు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, ఫిబ్రవరి29, 2020 నుంచే టీటీడీలో కల్తీ నెయ్యి బాగోతం మొదలైందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో తీసుకు వచ్చిన నెయ్యి పేకరణ టెండర్ల నింబధనలు నాటి పర్చేజ్ కమిటీ సమావేశంలో మార్చారని ఆయన అన్నారు. అసెంబ్లీలో శ్రీవారి లడ్డూ కల్తీపై చర్చ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నాటి పర్చేజ్ కమిటీలో భూమన కరుణాకర్ రెడ్డి.. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇద్దరు ప్రత్యేక ఆహ్వానితులుగా వెళ్లారని, ఆ ఇద్దరి ఒత్తిడితోనే నెయ్యి సేకరణ టెండర్ల నింబధనలు మార్చారని జ్యోతుల అన్నారు. గత ప్రభుత్వ తీర్మానాలు పక్కన మార్చి నెయ్యి కల్తీకి పాల్పడ్డారని,నెయ్యి కల్తీలో నిజమైన బాధ్యులను శిక్షించాలని జ్యోతుల నెహ్రూ డిమాండ్ చేశారు.

## నీటి హక్కుల అంశంలో చారిత్రక ద్రోహానికి

# పాల్పడింది బిఆర్ఎస్ పాలనలోనే...

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత ఉదయం)**

నీటి హక్కుల గురించి మాట్లాడే హక్కు బి.ఆర్.ఎస్ కెక్కడిదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సూటిగా బి.ఆర్.ఎస్ నేతలను ప్రశ్నించారు. కృష్ణా నదీ జలాల అంశంలో తెలంగాణా రాష్ట్ర నీటి హక్కుల విషయంలో చారిత్రక ద్రోహానికి పాల్పడిందే బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలోనే నని ఆయన విరుచుకుపడ్డారు.తత్ఫాలితంగా దక్షిణ తెలంగాణా ప్రాంత రైతాంగం నీటి కొరతతో పడరాని పాట్లు పడ్డారని ఆయన ధ్వజమెత్తారు. హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని పాలకవీడు మండలం జానపహాడ్ గ్రామంశివారు లో నిర్మిస్తున్న జవహర్ జానపహాడ్ ఎత్తిపోతల పథకం పనులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు.ఇ.ఎన్.సి జెనరల్ రమేష్ బాబు తో పాటు జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్, ఎస్.పి నరసింహ తదితరులు ఈ సమీక్ష లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సాగునీటి అంశంలో ప్రజలు పడుతున్న కష్టాలకు బి.ఆర్.ఎస్ పాలనలో జరిగిన అలసత్వమే కారణమన్నారు. కృష్ణా నది సాక్షిగా చెబుతున్నా నదీ జలాల అంశంలో తెలంగాణాకు చెందాల్సిన నీటి బొట్టును కూడ వదులు కునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నీటిపారుదల రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించామని,ధాన్యం దిగుబడిలో నమోదు అయిన రికార్డు అందుకు అద్దం పడుతుందన్నారు. నీటి హక్కుల విషయంలో నిర్లక్ష్యం చూపిన పదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనను చీకటిదశగా ఆయన అభివర్ణించారు.రాష్ట్ర విభజన అనంతరం కృష్ణా జలాల విషయంలో చేసిన తాత్కాలిక ఏర్పట్లలో నాటి ముఖ్యమంత్రి



కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు,నాటి నీటిపారుదల శాఖామంత్రి హరీష్ రావుల నేతృత్వంలోని బి.ఆర్.ఎస్ ప్రభుత్వం విభజిత ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన 811 టి.యం.సి లలో 66:34నిష్పత్తిలో నీటి కేటాయింపులకు ఒప్పందం కుదుర్చుకున్నారని అంటే విభజిత ఆంధ్రప్రదేశ్ కు 512 టి.యం.సి లు తెలంగాణా రాష్ట్రానికి కేవీపీ 299 టి.యం.సి ల కేటాయింపులకే ఆ ప్రభుత్వం అంగీకరించిందని ఆయన విమర్శించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నిర్వహించిన సమావేశంలో ఇదే అంగీకారానికి ఆమోదముద్ర వేసిన బి.ఆర్.ఎస్ పాలకులు తెలంగాణా రైతాంగాన్ని ఎడారి పాలు చేసి ద్రోహం చేశారని ఆయన మండిపడ్డారు. వీటన్నింటినీ అధ్యాయనం జరిపిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృష్ణా జలాశయాలలో తెలంగాణా రాష్ట్రానికి న్యాయబద్ధంగా చెందాల్సిన వాటా గురించి కృష్ణా వాటర్ డిస్ఫుట్ ట్రిబ్యునల్(కె డబ్ల్యుడిటి-2) తో పాటు కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు,సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వం వద్ద బలమైన వాదనలు వినిపిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దశాబ్దా కాలంగా అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ పాలనతో పోల్చి చూస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే కృష్ణా జలాలను అధికంగా వినియోగించుకున్నామని దానితో సాగు విస్తీర్ణం పెరిగి ధాన్యం దిగుబడి పెరిగిందని ఆయన గణాంకాలతో సహా వివరించారు. ధాన్యం దిగుబడితో పాటు కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయాలు దేశ చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించి రాష్ట్రం అగ్రభాగాన నిలుచోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయంతో పోల్చుకున్నా రాష్ట్రం ఏర్పడ్డాక గత పదేళ్ల తెలంగాణా రాష్ట్రంలోనూ ఇంతటి స్థాయిలో దిగుబడి, కొనుగోళ్లు జరిగిన దాఖలాలు మచ్చుకైనా కనిపించవని ఆయన పేర్కొన్నారు.ఖరీఫ్ సీజన్ లో రికార్డు స్థాయిలో 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర తో పాటు సన్నాలకు ప్రభుత్వం అందిస్తున్న బోనస్ మొత్తం కలిపి 19,000 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాలలో జమ చెయ్యగా వడ్డీలు ఇతరత్రా కలిపి రైతులకు చెల్లించిన 19,000 వేల కోట్లు కలుపుకుని రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ లో 20,500 కోట్లు ఖర్చు చేసిందని ఆయన వివరించారు.2028 నాటికి కృష్ణా బేసిన్ లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేయడంతో ప్రభుత్వం ముందున్న కర్తవ్యమన్నారు.వచ్చే శాసనసభ ఎన్నికలకు ముందే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం తో సహా భీమా,నెట్టెంపాడు, కోయిలసాగర్,పాలమూరు-రంగారెడ్డి, ఎస్.ఎల్.బి.సి ,డిండి లతో పాటు చిన్న తరహా ఎత్తిపోతల పథకాలన్నింటిని పూర్తి చేసి వ్యవసాయానికి సమృద్ధిగా సాగు నీరు అందిస్తామని ఆయన ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన 15000 ఎకరాలకు సాగునీరు అందించే రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిని సమీక్షించారు. అదే విదంగా సవరించిన అంచనాల ప్రకారం నియోజకవర్గ పరిధిలోని పాలకీడు మండలం జానపహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న జవహర్ జానపహాడ్ ఎత్తిపోతల పథకం ద్వారా 15 గ్రామాలకు చెందిన 10,000 వేల ఎకరాల ఆయకట్టుతో పాటు సురక్షితమైన త్రాగు నీరు లభిస్తుందన్నారు.వాస్తావానికి మొదట దీని సామర్థ్యం 5,650 ఎకరాలకు పరిమితం గా ఉండేది అని ఆయన చేప్పారు వచ్చే మే నాటికి ఈ ఎత్తిపోతల పథకం పూర్తి అయితే సుమారు 2,000ఉ3,000 మంది రైతులకు, ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో గిరిజన సముదాయాలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు.

## ఒత్తిడికి లోనుకాకండి ధైర్యంగా పరీక్షలు రాయండి..

### ఇంటర్మీడియట్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సంతోష్ సందేశం

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24(ప్రభాత ఉదయం)**



విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండ ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాయాలని గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం ఆయన ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూజిల్లాలో బుధవారం నుండి నిర్వహించబడుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ...పరీక్షా కేంద్రాలకు గంట ముందు హాజరుకావాలని, హాల్ టికెట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలిపారు. పరీక్షా నియమాలను కచ్చితంగా పాటించాలని, మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాలకు తీసుకురావద్దని సూచించారు. మాల్ ప్రాక్టీస్ పద్ధతులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదివి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సరైన పౌష్టిక ఆహారం తీసుకొని, తగిన విశ్రాంతితో పరీక్షలకు హాజరుకావాలన్నారు. పట్టుదల, ఆత్మవిశ్వాసంతో చదివిన ప్రతి విద్యార్థి విజయం సాధిస్తాడని విశ్వాసం వ్యక్తం చేస్తూ, పరీక్షలకు హాజరయ్యే వారందరికీ జిల్లా కలెక్టర్ సంతోష్ శుభాకాంక్షలు తెలిపారు.

# కేరళ.. ఇక కేరళం

### రాష్ట్ర పేరు మార్పునకు ఓకే

### ఆమోదించిన కేంద్ర కేబినెట్

### రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రం పేరును మార్చాలంటూ కేరళ ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మలయాళ భాషలో రాష్ట్రం పేరును కేరళం అని పిలుస్తారని, అయితే రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లో ఇప్పటికీ కేరళ అనే ఉందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ గతంలోనే అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ మార్పు ద్వారా మలయాళీ ప్రజల సాంస్కృతిక అస్తిత్వాన్ని, భాషా గౌరవాన్ని జాతీయ స్థాయిలో ప్రతిబింబించేలా అడుగులు పడ్డాయి. ఈ పేరు మార్పు ప్రక్రియ సాఫీగా సాగాలంటే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం సవరణలు చేపట్టాల్సి ఉంటుంది. కేంద్ర క్యాబినెట్ ఆమోదం లభించినందున రాబోయే పార్లమెంటు సమావేశాల్లో దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉంది. రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో పొందుపరిచిన అన్ని భాషల్లోనూ రాష్ట్రం పేరును కేరళంగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. వాస్తవానికి కేరళ అసెంబ్లీ గత ఏడాదిలోనే రాష్ట్రం పేరు మార్పుపై ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అధికార పక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అందరూ ఈ నిర్ణయాన్ని సమర్థించారు. మలయాళీ సమాజం తమ రాష్ట్రాన్ని దశాబ్దాలుగా కేరళం అని పిలుచుకుంటున్నప్పటికీ, అధికారిక రికార్డుల్లో కేరళ అని ఉండటం సరైంది కాదని వారు వాదించారు. ఈ ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకోవడం విశేషం. కేంద్రం తుది ఆమోదం తెలిపి, గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత, అన్ని ప్రభుత్వ రికార్డులు, పాఠ్యపుస్తకాలు , బోర్డులపై రాష్ట్రం పేరు కేరళం గా మారుతుంది. ఇది కేవలం పేరు మార్పు మాత్రమే కాకుండా, ఒక రాష్ట్రం తన భాషా మూలాలను వెతుక్కుంటూ సాగించిన ప్రయాణంగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. ఇప్పటికే ఒడిశా వంటి రాష్ట్రాలు తమ పేర్లను మార్చుకున్న బాటలోనే ఇప్పుడు కేరళం కూడా నిలిచింది.

## ఒకే కుటుంబంలో

# ముగ్గురు ఆత్మహత్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత ఉదయం)**

అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఆత్మహత్యకు పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఆర్థిక ఇబ్బందులే ఈ ఘోర నిర్ణయానికి కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది. మృతులను రామరాజు (55), ఆయన భార్య మాధవి (50), మరియు కుమారుడు శశాంక్ (24) గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. రామరాజు స్థానికంగా హోటల్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. గత కొంతకాలంగా వ్యాపారంలో నష్టాలు రావడంతో రామరాజు అప్పుల పాలయ్యారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం రామరాజు ఇంటి తలుపులు తెరుచుకోకపోవడంతో చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు.. తలుపులు తెరిపించి చూడగా లోపల ముగ్గురూ విగతజీవులుగా కనిపించారు. రామరాజు, మాధవి ఉరివేసుకుని ప్రాణాలు తీసుకోగా, శశాంక్ తన మణికట్టు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అప్పుల భారం పెరిగిపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై కుటుంబమంతా ఈ విపరీత నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు.. కేసు నమోదు చేసి ఆర్థిక లావాదేవీల కోణంలో విచారణ జరుపుతున్నారు.


## బాల్క సుమన్‌ను పరామర్శించిన కేటీఆర్

మొదటి పేజీ తరువాయి...

కుటుంబానికి సమర్పించుకుంటున్న వేల కోట్ల రూపాయల గురించే చర్చ జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. రెండేళ్ల కాలంలోనే ఢిల్లీకి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి వద్ద వెయ్యి కోట్లు సిద్ధంగా ఉన్నాయంటే, రాష్ట్ర ప్రజల సొమ్మును ఇంకెన్ని వేల కోట్లు మింగేశారో అర్థం చేసుకోవాలని అన్నారు. "ఆ వెయ్యి కోట్లు నీ అయ్యా సొమ్మా? లేక నీ అబ్బ సొమ్మా? ఎక్కడి నుంచి తెచ్చావు?" అని ముఖ్యమంత్రిని ఉద్దేశించి కేటీఆర్ ఘాటుగా ప్రశ్నించారు. ప్రజల కష్టార్జితాన్ని దోచుకుని గాంధీ కుటుంబానికి కప్పం కడతారా అంటూ మండిపడ్డారు.

రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అగాధంలోకి నెట్టిందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో డిసెంబర్‌లోనే రైతుల ఖాతాల్లో చేరే రైతుబంధు నిధులు, మార్చి నెల వచ్చినా ఇప్పటికీ అందించలేకపోయారని ఎద్దేవా చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి, రుణమాఫీ చేసే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేవని దుయ్యబట్టారు. కనీసం రైతులు పండించిన జొన్న, పత్తి పంటలను కూడా కొనుగోలు చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన చరిత్ర రేవంత్ రెడ్డిదని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి ఇంత బాహాటంగా అవినీతికి పాల్పడుతుంటే ఈడీ, సీబీఐ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు ఏం చేస్తున్నాయని ఆయన నిలదీశారు.

# గగన్ పహడ్ ప్రధాన రోడ్డు బాగుచేయాలి




అధ్వాన్నంగా గగన్ పహాడ్ రోడ్లు

**బుద్వేల్, ఫిబ్రవరి 24 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ సర్కిల్ గగన్ పహడ్ లో రోడ్లు అధ్వాన్నంగా తయారైనాయని మైలార్దేవుపల్లి డివిజన్ - 2 అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి అన్నారు. జాతీయ రహదారి నుంచి బస్తీకి అనుసంధానంగా ఉన్న రోడ్డు పూర్తిగా పాడై కంకర తేలింది. దీనిపై జాతీయ రహదారి అధికారులను, రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులను కలిసి విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని ఆయన అన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే బంధువుల ఇళ్ల ముందు ఉన్న రోడ్డునే మళ్లీ మళ్లీ వేస్తున్నారని, గగన్పహాడ్ ప్రధాన రహదారి గురించి మాత్రం పట్టించుకోవడం లేదని సూరెడ్డి వినయ్ రెడ్డి అన్నారు. రోడ్డు బాగాలేకపోవడం వల్ల గగన్ పహడ్ లో ప్రతి రోజు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.

# విద్యార్థులకు సైన్స్ ఫేయిర్‌లు భవిష్యత్తులో ఎంతో దోహదం: పి కార్తీక్ రెడ్డి

## ఆరాధన స్కూల్లో ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్




శివరాం పల్లి లోని ఆరాధన పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించి తిలకిస్తున్న రాజేంద్రనగర్ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ పి కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి24(ప్రభాత ఉదయం)**

విద్యార్థులకు వైజ్ఞానిక ప్రదర్శనలు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడతాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు.మంగళవారం రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని శివరాంపల్లి ఆరాధన స్కూల్ లో సైన్స్ ఫేయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను వీక్షించి, అభినందించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...సమాజంలోని సమస్యలను కనుగొని వాటిని పరిష్కార మార్గాలు చూపడానికి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.జయ సృష్టిని ప్రతీ సంవత్సరం నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను,శాస్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందించగలుగుతున్నామని అన్నారు.విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భావిభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు చదువుతోనే సమాజంలో మనిషికి గుర్తింపు ఉంటుందన్నారు.విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించి ముస్ముందు ఆ నైపుణ్యం సమాజానికి తోడ్పడేలా కృషి చేయాలన్నారు.ఉన్నత విద్యను అభ్యసించి భావి భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చదువుతోనే సమాజంలో మనిషికి గుర్తింపు ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పొడవు అర్చనా జయప్రకాష్, పాఠశాల కరస్పాండెంట్ పోయిలా మనోహర్,కోలన్ సుభాష్ రెడ్డి జీవన్ దాస్,చిట్టిగారి నరేందర్ రావు, గుమ్మడి కుమార్,సదాల వెంకట్ రెడ్డి,బద్దం శ్రీకాంత్ రెడ్డి, సూర్యం,శ్రీవర్ధన్ రెడ్డి,కోరని రవీందర్, మైసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గోవుల కంటైనర్ పట్టివే..

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి24(ప్రభాత ఉదయం)**



అక్రమంగా పశువులను కంటైనర్‌లో కబేళాలకు తరలిస్తుండగా గోరక్షదళ్ సభ్యులు అడ్డుకున్నారు.ఈ ఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది.శంషాబాద్ వైపు నుంచి కంటైనర్‌లో అక్రమంగా తరలిస్తున్న దాదాపు 30 వరకు గోవులను గోరక్ష దళ్,బజరంగ్ దళ్ సభ్యులు గోవులను కాపాడారు.గోవులను అక్రమంగా కంటైనర్ వాహనంలో తరలిస్తున్నారనే సమాచారంతో గోరక్షక్ దళ్,బజరంగ్ దళ్ సభ్యులు కంటైనర్ వాహనాన్ని శివరాంపల్లి నుంచి ఆరాంఘర్ వరకు ఫాలో చేశారు.గోరక్షక్ సభ్యుల నుంచి తప్పించుకునేందుకు కంటైనర్ డ్రైవర్ ముందు వెళ్తున్న కారును ఢీకొట్టాడు.దీంతో రెండు వాహనాలు ఆరాంఘర్ పిల్లర్ నెంబర్ 311వద్ద నిలిచిపోయాయి. దీంతో ఆరాంఘర్ చౌరస్తాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.కంటైనర్ డ్రైవర్ తప్పించుకునే ప్రయత్నం చేయగా గోరక్షక్ దళ్ సభ్యులు పట్టుకుని చితకబాదారు.అత్తాపూర్ పోలీసులు వాహనాన్ని ఠాణాకు తరలించి అక్కడి నుంచి జీయగూడ గోశాలకు తరలించారు.గోవులను తరలిస్తున్న వారిపై గోరక్షక్ దళ్ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.గోవుల అక్రమ తరలింపు పై కేసు నమోదు చేసినట్లు అత్తాపూర్ సీఐ నాగేశ్వరరావు తెలిపారు.

# రాజేంద్రనగర్ ఆర్డీవోను కలసిన మధు పార్క్ రిడ్జి అపార్ట్మెంట్ వాసులు

**బుద్వేల్, ఫిబ్రవరి 24 (ప్రభాత ఉదయం)**

బండ్లగూడ జాగీర్ టిప్పుఖాన్ బ్రిడ్జి పక్కన ఉన్న మధు పార్క్ రిడ్జి అపార్ట్మెంట్ ప్రతినిధులు మంగళవారం రాజేంద్రనగర్ ఆర్డీవో, మీసీ సుం దరీకరణ భూసేకరణ అధికారి వెంకట్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. మధు పార్క్ రిడ్జి అపార్ట్మెంట్ కు సంబందించిన 10,34 ఎకరాల భూమిని మూసీ సుందరీకరణ కోసం భూ సేకరణ చేయడానికి నోటిఫికేషన్ ను విడుదల చేయడంతో వారు ఆర్డీవో వెంకట్ రెడ్డి ని కలసి సమస్యను ఆయన దృష్టికి తీసుకురావడానికి ఉప్పర్పల్లి లోని ఆర్డీవో కార్యాలయానికి వచ్చారు. అపార్ట్మెంట్ భూమిలో దాదాపుగా 2.20 ఎకరాల భూమి మూసీ కి 50 మీటర్ల లోపు బఫర్ జోన్ లో ఉందని ఆర్డీవో వెంకట్ రెడ్డి తెలిపారు. వారికి ఇబ్బందులు కలుగకుండ నష్టపరిహారం అందరికి వచ్చినట్లే వారికి ఇప్పిస్తామన్నారు. ఆర్టీవో ను కలసిన వారిలో అసోసియేషన్ ప్రతినిధులు కె శ్రీశైలం, డి శ్రీనివాస్ రెడ్డి, జి వి శేఖర్, డాక్టర్ ఎం ఖరీముల్లా, ఎస్ రాంబాబు, ఆర్ ఎస్ రాయుడు లు ఉన్నారు.



రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి ని కలసిన మధు పార్క్ రిడ్జ్ ప్రతినిధులు



ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను కలిసి తమ బాధలు చెప్పుకుంటున్న మధు పార్క్ రిడ్జ్ వాసులు

# మధు పార్క్ రిడ్జి అపార్ట్మెంట్ వాసులకు ఇబ్బందులు కలుగకుండ చూస్తా : ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

**బుద్వేల్, ఫిబ్రవరి 24 (ప్రభాత ఉదయం)**

మధు పార్క్ రిడ్డి అపార్ట్మెంట్ నివాసుల ప్రయోజనాలే మా ప్రాధాన్యత అని వారికి ఇబ్బందులు కలుగకుండ చూస్తామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. అపార్ట్మెంట్ లోని బఫర్ జోన్, నిర్మాణ అనుమతులపై తలెత్తిన వివాదాలపై ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ స్పందించారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. అపార్ట్మెంటు నివాసితు భవిష్యత్తు, వారి పెట్టుబడులకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. బిల్డర్ చేసిన తప్పులకు అమాకపు కొనుగోలుదారులు బలికాకుండదనేది ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. బఫర్ జోన్ పరిధిలో ఉన్న ఫ్లాట్ల యజమానులకు ప్రభుత్వం తరపున రెండు రకాల ఆప్షన్లు ఉన్నాయన్నారు. ప్రస్తుతం మధు పార్క్ రిడ్డి అపార్ట్మెంట్ లో ఉన్న విస్తీర్ణంలో వేరే సురక్షితమైన గేటెడ్ కమ్యూనిటీ లో రెడీ టు ఆక్యూపై ప్లాట్లను కేటాయించడం ఒకటైతే, మార్కెట్ రేటు ప్రకారం తగిన నష్టపరిహారం చెల్లించడం రెండవదన్నారు. ఇదే విషయాన్ని తనను కులవడానికి వచ్చిన అపార్ట్మెంట్ వాసులకు తెలియజేశానన్నారు. ఎవరు కూడా రాజకీయ ప్రలోభాలకు గురి కావద్దన్నారు. బాధితులందకి న్యాయం జరిగేలా చూస్తానన్నారు. నా నియోజకవర్గం పరిధిలో నివసించే ప్రజలందరికి ఒక స్పష్టమైన హామీ ఇవ్వడానికి ముందుకు వచ్చానన్నారు. బిల్డర్ చేసిన తప్పులకు మీకు ఇబ్బందులు కలుగనివ్వనని ముధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెం ట్ వాసులకు సూచించారు.



విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి

# మూసీ సుందరీకరణ కోసం చేస్తున్న భూ సేకరణలో మెరుగైన నష్ట పరిహారం చెల్లిస్తాం

## రాజేం ద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 24 (ప్రభాత ఉదయం) :**

మూసీ సుందరీకరణ లో బాగంగా భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితులకు మెరుగైన నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే వారి భూములు, ఇండ్లను తీసుకోవడం జరుగుతుందని, ఇప్పటికిప్పుడు వారిని వెళ్లి పోవాలని చెప్పడం లేదని రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉప్పర్పల్లిలో గల రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మూసీ రివర్ ఫ్రంట్ ఆధ్వర్యంలో చేపడుతున్న మూసీ సుందరీకరణ కు చేపడుతున్న భూ సేకరణ నోటిఫికేషన్ గురించి గండిపేట్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డితో కలసి వివరిం చారు. హిమాయత్ సాగర్ చెరువు కట్ట కు 500 మీటర్ల వరకు విస్తరించి ఉన్న 44 ఎకరాలను భూ సేకరణ చేయడానికి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. చెరువు కట్ట కు 500 మీటర్ల లోపు గండిపేట్ మండలం దర్గా ఖలీజ్ ఖాన్ రైతులకు చెందిన 24.38 ఎకరాలు, కిస్మతూర్ రైతులకు చెందిన 19.10 ఎకరాలు ఉన్నాయన్నారు. మూసీ, ఈసా నదులకు 50 మీటర్ల బఫర్ జోన్ లో ఉన్న భూములను భూ సేకరణ ద్వారా మెరుగైన నష్టపరిహారం చెల్లించి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈసా, మూసీ సం గమం వద్ద పెద్ద పార్కు సర్కిల్ వస్తున్న నేపథ్యంలో అక్కడ 50 మీటర్ల కంటే అధికంగా భూ సేకరణ చేపట్టడం జరుగుతుందని, అలాంటి భూములకు మార్కెట్ వాల్యూ చెల్లించి తీసుకోవడం జరుగుతుం దన్నారు.

**మధు పార్క్ రిడ్జి అపార్ట్మెంట్ వాసులకు మెరుగైన నష్టపరిహారం అందజేస్తాం :**

గండిపేట్ మండలం టిప్పుఖాన్ బ్రిడ్జి సమీపంలో 2004 నుంచి 2010 వరకు మధు పార్క్ రిడ్జి అపార్ట్మె ంట్ నిర్మాణం జరుగగా, 2014 వరకు అపార్ట్మెంట్ లోని ఫ్లాట్ లలోకి ప్రజలు వచ్చారన్నారు. 2004 లో ఉన్న నిబంధనల ప్రకారం మూసీ కి బఫర్ జోన్ 12 మీటర్లు ఉండేదని చెబుతున్నారని, 2012 నుంచి ఆ నిబంధన మూసీ కి బఫర్ జోన్ 50 మీటర్లు గా నిర్ణయించడం జరిగిందన్నారు. ఆ నిబంధనల ప్రకారం మధు పార్క్ రిడ్జి అపార్ట్మెంట్ లో 6.5 ఎకరాలలో నిర్మించిన 245 ప్లాట్ లలో నలభై శాతం అంటే 2.5 ఎకరాలు బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందన్నారు. అయినప్పటికి వారికి కూడా ఎలాంటి ఇబ్బందులు కలుగచేయకుండ అందరికి ఒకేలా నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం చేయడం జరుగుతుందని, బాదితుల కోరిక, ఆలోచన ల ప్రకారం వారితో చర్చించి నష్టపరిహారాన్ని మెరుగైన పద్దతిలో చెల్లించడానికి ప్రభుత్వంలోని పెద్దలు ఆలోచన చేస్తారన్నారు. ఆ తర్వాత వ్యక్తిగతంగా ఎవరికెవరికి భూములు ఉన్నాయి.. ఎవరి పేరు మీద ఇం డ్లు ఉన్నాయి.. అనే వివరాలు సేకరించాక, అందుకు సంబందించిన నష్టపరిహారం చెల్లించడం జరుగుతుం దన్నారు. నష్ట పరిహారం పూర్తి స్థాయిలో చెల్లించిన అనంతరమే ఇండ్లు ఖాళీ చేయించడం జరుగుతుం దన్నారు. అందుకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

**మధు పార్క్ రిడ్జి అపార్ట్మెంట్ వాసులు కూడా కలిశారు :**

మధు పార్క్ రిడ్జి అపార్ట్మెంట్ ఏ, బీ బ్లాక్లకు చెందిన కొందరు మంగళవారం ఆర్డీవో కార్యాలయానికి వచ్చి తనను కలిశారని ఆర్డీవో వెంకట్ రెడ్డి తెలిపారు. వారికి పూర్తి విషయాన్ని చెప్పడం జరిగిందని, వారు వెళ్లి అపార్ట్మెంట్ లో ఉండేవారికి వివరించి గ్రామ సభలు పెట్టుకుంటామన్నారని గుర్తు చేశారు.

# ఒక్క నిర్లక్ష్యం.. ఒక జీవితం!

## 'అరైవ్ అలైవ్'తో రోడ్డు ప్రమాదాలపై యుద్ధం

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24(ప్రభాత ఉదయం)**




రోడ్డు మీద ఒక చిన్న నిర్లక్ష్యరౌ క్షణం అలసత్వరౌ ఒక కుటుంబానికి జీవితాంతం మానని గాయంగా మారుతోంది. ఈ వాస్తవాన్ని ప్రజలకు గుర్తు చేస్తూ, రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకశీగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' రెండవ దశ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు జిల్లాలో విస్తృతంగా కొనసాగుతోంది. 'అరైవ్ అలైవ్' రెండవ దశ లో భాగంగా మూడవ రోజు లో భాగంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు ప్రజలకు రోడ్డు భద్రతపై స్పష్టమైన మార్గనిర్దేశం అందిస్తున్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం లోపించడం వంటి కారణాల వల్ల జరుగుతున్న ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రధానంగా ఈ రోజు జమ్మిచేడు జమ్ములమ్మ జాతరను పురస్కరించుకొని జాతరకు వచ్చే తెలుగు రాష్ట్రాల వారి తో పాటు కర్ణాటక భక్తులకు ట్రాఫిక్ ఎస్సై బాల చందర్ రోడ్డు ప్రమాదాల పై అవగాహనా కల్పించారు. సురక్షిత ప్రయాణం కుటుంబాలకు ఎంత అవసరమో తెలియజేస్తూ ప్రమాద బాధిత కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలను ఉదాహరణలతో వివరించి, చిన్న జాగ్రత్తలు ఎంతటి ప్రాణనష్టాన్ని నివారించగలవో తెలియజేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాల్సిందిగా, మద్యం సేవించి వాహనం నడపరాదని, పరిమిత వేగాన్ని పాటించాలని సూచించారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే అనేక ప్రాణాలు రక్షించవచ్చని పోలీసులు పేర్కొన్నారు.

'అరైవ్ అలైవ్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమేనని అధికారులు స్పష్టం చేశారు.

ట్రాఫిక్ నియమాల అమలు కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్‌ను పూర్తిగా అరికట్టాలని కూడా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు, ఆటో మరియు కార్ డ్రైవర్లు, స్థానిక ప్రజలు చురుకుగా పాల్గొన్నారు.




## గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌ని సందర్శించిన.... ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ

**పాలకుర్తి,ఫిబ్రవరి 24 (ప్రభాత ఉదయం):**

జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ని సందర్శించడం జరిగింది అనంతరం విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ మాట్లాడుతూ ఈ హాస్టల్లో ఉన్న విద్యార్థులు చాలా రకాల సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. హాస్టల్లో సీసీ కెమెరా పర్యవేక్షణ సరిగా పనిచేయడం లేదని అన్నారు అదేవిధంగా నాణ్యమైన భోజనం అందించే విధంగా చూడాలని అన్నారు అదేవిధంగా స్నాక్స్ గడువు అయిపోయిన స్నాక్స్ అందించడం అది విషపూరిత ఆహారంగా మారుతుందని అన్నారు కావున స్నాక్స్ అందించడం ఖచ్చితంగా గడువు కాలం ఉన్న స్నాక్స్ అందించాలని అన్నారు మూత్రశాలలో అపరిశుభ్రంగా ఉండడం వలన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు అదేవిధంగా సబ్జెక్టుకి సరిపడా అధ్యాపకులు లేనందున విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంలో లోపం ఉందని అన్నారు తక్షణమే ఉన్నత అధికారులు ఈ యొక్క హాస్టల్ని సందర్శించి ఆ యొక్క సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ కడారి మానస ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు యాపన్న రాథోడ్ జిల్లా సహా కార్యదర్శి ఆర్య జిల్లా నాయకులు వంశీ నస్రిన్ అరవింద్ సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.



ఆరాంఘర్ చౌరస్తాలో కొవ్వొత్తుల ను వెలిగించి నిరసన తెలుపుతున్న రజక సంఘం నాయకులు

## పసి పాప మరణానికి కారణం అయిన వారిని కటినంగా శిక్షించాలి

### రజక సంఘం నాయకులు

**బుద్వేల్, ఫిబ్రవరి 24(ప్రభాత ఉదయం) :**

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలోని మల్లన్న స్వామీ దేవాలయం వద్ద ఒక కుటుంబంపై జరిగిన దారుణ దాడిని ఖండిస్తూ బుద్వేల్ రజక సంఘం ఆధ్వర్యంలో ఆరాంఘర్ చౌరస్తా వద్ద కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కొందరి దాడిలో రెండు నెలల చిన్నారి మృతి చెందగా, తల్లిదండ్రులు తీవ్రంగా గాయపడ్డారు. దాడికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మృత శిశువు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పెండ్యాల శ్రీధర్, బొమ్మ రాజు నరసింహ, వేణుగోపాల్, సీహెచ్ గండయ్య, వి శ్రీశైలం, పడకంటి శంకర్, రామచందర్, విష్ణు, రమేష్, సందీప్, వి శంకర్, అజయ్, మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్టు చేయూత

**పాలకుర్తి,ఫిబ్రవరి 24(ప్రభాత ఉదయం):**

పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన ఎడవెల్లి ఐలయ్య(మేస్త్రి) నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం ఆయన ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యాన్ని,నెలకు సరిపడా నిత్యావసరాలను అందజేసి ట్రస్ట్ తరుపున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ధైర్యం చెప్పిన అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు. ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్,ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి,మృతుడి కుటుంబసభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన గురుకుల పాఠశాలలో.... క్షుద్ర పూజలు అవాస్తవం

### గిరిజన గురుకులాల డిప్యూటీ సెక్రటరీ డి.ఎస్ వెంకన్న

**పాలకుర్తి,ఫిబ్రవరి 24(ప్రభాత ఉదయం):**

గూడూరు గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఏర్పడిన ఘటనపై రాష్ట్ర గిరిజన గురుకులాల సెక్రటరీ తో పాటు జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తామని గిరిజన గురుకులాల డిప్యూటీ సెక్రటరీ డిఎస్ వెంకన్న తెలిపారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థినీలకు నాణ్యమైన ఆహారం అందించక పోవడంతో పాటు, విద్యా బోధన చేసేందుకు ఉపాధ్యాయులు లేకపోవడంతో 23న సోమవారం విద్యార్థినీలు రోడ్డుపై బటాయించడంతో రాష్ట్ర గిరిజన గురుకులాల సెక్రటరీ తో పాటు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం గిరిజన బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్ వెంకన్న మాట్లాడుతూ పదవ తరగతితో పాటు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సమన్వయంతో ఉపాధ్యాయులు కృషి చేయాల్సి ఉండగా సమన్వయం కొరవడంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించకపోవడం, కాస్మోటిక్ చార్జీలు చెల్లించకపోవడం విద్యార్థినీలను ఆందోళన కలిగించిందని తెలిపారు. పాత, కొత్త బియ్యం తేడాతో భోజన తయారీలో జాప్యం జరిగిందని విచారణలో తేలింది అన్నారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు తలెత్తిన తమ దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపాల్ తో పాటు వార్డెన్ ను, ఉపాధ్యాయులను సూచించారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు పునరావృతం కాకూడదని, సమస్యలు పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షల సమయంలో ప్రిన్సిపాల్ హెడ్ క్వార్టర్ లోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు. విద్యార్థినీల సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గూడూరు గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఎలాంటి క్షుద్ర పూజలు జరగలేదని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రిన్సిపాల్ తన ఛాంబర్ లో సేవాలాల్ జయంతి వేడుకలను జరుపుకుందని తెలిపారు. క్షుద్ర పూజల పేరుతో వస్తున్న అపోహలను విద్యార్థినిలు నమ్మకూడదని సూచించారు. ఉన్నతాధికారులకు సమర్పించే నివేదికలో వారి ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## పరీక్ష కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద బందోబస్తు

# పకడ్బందీగా నిర్వహించాలి

### అదనపు డిజిపి

**రంగారెడ్డి,ఫిబ్రవరి24(ప్రభాత ఉదయం)**

పరీక్ష కేంద్రాలు,స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు డిజిపి అన్నారు. ఈ సందర్భంగా అదనపు డిజిపి మాట్లాడుతూ...పరీక్ష కేంద్రాలు,స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని,పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని తెలిపారు. రాష్ట్ర సరిహద్దులలో గల పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ...జిల్లాలో పరీక్షలను సజావుగా సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి చేపట్టవలసిన చర్యలపై తగు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 200 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లాలో మొత్తం 1,54,472మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని,విద్యార్థినీ,విద్యార్థులు పరీక్ష నిబంధనలను పాటించేలా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటామని




రావు,వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితా దేవి,పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలకు టీవీ బహుకరణ

**పాలకుర్తి,ఫిబ్రవరి 24 (ప్రభాత ఉదయం):**

మంగళవారం రోజు పాలకుర్తి మండలం దర్దేపల్లి ప్రాథమిక పాఠశాల నుండి జనవరి 31 న ఉద్యోగ విరమణ పొందిన వడిచర్ల సధాకర్ 1 నుండి 5 వ తరగతి విద్యార్థుల ప్రయోజనార్థమై పాఠశాలకు జీవితాంతం జ్ఞాపకంగా ఉండేవిధంగా 32 ఇంచుల ఎల్ఈడి టీవీ బహుకరణ చేయడం జిరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవగిరి సూర్యప్రకాష్ పాఠశాల ఉపాధ్యాయుల వెంకట నర్సయ్య, నాగజ్యోతి అభినందించారు. విద్యార్థులు మాస్టర్ కి ధన్యవాదము లు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేషం,వెంకట నర్సయ్య, నాగజ్యోతి ,శ్రీనివాసు, ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను సక్రమంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

రంగారెడ్డి,ఫిబ్రవరి24(ప్రభాత ఉదయం)




ఈనెల 25వ తేదీ బుధవారం నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ఎలాంటి చిన్న తప్పిదాలకు తవ్వివకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత ఆర్డీఓలు,ఎంపిడిఓలు,ఆర్.సి.లు,పోలీస్ శాఖ అధికారులు,విద్యుత్ అధికారులు,విద్యాశాఖ అధికారులు,సంబంధిత శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షలపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 25వ తేదీ బుధవారం నుండి మార్చ్ 18వ తేదీ వరకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు చేపట్టవలసిన పనులను సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఇంటర్మీడియట్ పరీక్షలకు నిర్వహణకు సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని,డివిజన్ స్థాయిలో సంబంధిత అధికారులతో వాట్సప్ గ్రూప్ చేయాలన్నారు.ఆర్డీఓ కార్యాలయాలలో ఎగ్జామ్ సెల్ ను ఏర్పాటు చేయాలన్నారు.పరీక్ష విధులు నిర్వహించే ప్రతి అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు.పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా నిర్వహించాలన్నారు. జిల్లాలో 200పరీక్షా కేంద్రాల ద్వారా 84,301మంది మొదటి సంవత్సరం విద్యార్థులు,70,171మంది రెండవ సంవత్సరం విద్యార్థులు,జిల్లాలో మొత్తం 1,54,472 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని,31 ప్రశ్నపత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని,మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని,పరీక్షా పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని,పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేసి సిబ్బంది కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.విద్యుత్శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోవాలని సూచించారు.పరీక్షాకేంద్రాలలో అవసరమైన మంచినీరు,ఫాన్స్,టాయిలెట్స్ ఏర్పాట్లు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పరీక్ష కేంద్రాల్లోకి ఎవ్వరూ కూడా మొబైల్ ఫోన్స్ తీసుకెళ్లకూడదని,విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికాలు,ముఖ్యంగా మొబైల్ ఫోన్లు తీసుకెళ్లకుండా పరిశీలించాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీఓలు జగదీశ్వర్ రెడ్డి,అనంత్ రెడ్డి,సరిత,మున్సిపల్ కమిషనర్లు,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యానాయక్,విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు,వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలితా దేవి,పోలీస్ అధికారులు,పోస్టల్ శాఖ అధికారులు,ఆర్టీసీ అధికారులు,విద్యుత్ శాఖ అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు

## జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24(ప్రభాత ఉదయం)




పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు.పదో తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణపై మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ అన్ని జిల్లాల కలెక్టర్లు పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశ్నాపత్రాలు పరీక్ష కేంద్రాలకు చేరే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నిచర్ కొరత లేకుండా చూసుకోవాలని, ఇతర మౌలిక వసతులన్నీ కల్పించాలని ఆదేశించారు. ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ పాల్గొన్నారు. వీసి అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ పరీక్షలు జరిగే ఆయా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. విద్యార్థులతోపాటు పరీక్షల విధులు నిర్వర్తించే ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులు ఎట్టి పరిస్థితుల్లో ఎలక్ట్రానిక్స్ వస్తువులు, సెల్ ఫోన్స్ పరీక్ష కేంద్రాలకు తీసుకు రాకూడదన్నారు. పరీక్షలు జరగడానికి గంట ముందే ఆయా కేంద్రాల్లోని హాల్స్ ను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రాథమిక చికిత్స, తాగునీరు, టాయిలెట్స్, తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రెవెన్యూ , తపాలా, రవాణా, ఆర్టీసీ, ట్రెజరీ, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులు కూడా తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి జిల్లాలో పరీక్షలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డీఈవో విజయలక్ష్మి, డిఐఈఓ హృదయ రాజు, డిటిఓ వెంకటేశ్వరరావు, డిపిఓ శ్రీకాంత్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### మెహదీపట్నం, లంగర్ హౌస్, టోలిచౌకి ప్రాంతాల్లో

# పర్యటించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

### కొనసాగుతున్న జలమండలి.. బస్తీ బాట..!





హైదరాబాద్, ఫిబ్రవరి 24(ప్రభాత ఉదయం)

"జలమండలి.. బస్తీ బాట..!" కార్యక్రమం భాగంగా మంగళవారం గోల్కొండ జోన్ పరిధిలోని నానల్ నగర్ చౌరస్తా వద్ద సీవరేజ్ మరమ్మత్తు పనులను ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. ఈ ప్రాంతంలో హోటళ్లు, వాణిజ్య సముదాయాలు ఘనపదార్థాలు సీవరేజ్ లైన్లలో వదలడంతో మ్యాన్ హోళ్ళు తరచూ పొంగడం జరుగుతుంది. దానివల్ల ట్రాఫిక్ ఆటంకం ఏర్పడుతుంది. ఎప్పటికప్పుడు డీ-సిల్టింగ్ పనులు చేపట్టినా.. శాశ్వత పరిష్కారం ఖచ్చితంగా గుర్తించలేకపోయారు. ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మంగళవారం ఆ ప్రాంతాన్ని సందర్శించి.. నానల్ నగర్ నుంచి మెహిదీపట్నం వైపుగా ఉన్న మ్యాన్ హోళ్ళను అధికారులతో కలిసి పరిశీలించారు. ఫుట్ పాత్ అనుకుని ఉన్న మాన్ హోళ్లలోకి అక్కడక్కడ చెట్ల వేర్లు చేరి సమస్య పెంచిందని గుర్తించారు. దీంతో తాత్కలిత చర్యగా చెట్ల వేర్లను తొలగించి ధ్వంసమైన మ్యాన్ హోళ్ళను పునర్నిర్మాణం చేయాలని సూచించారు. అలాగే శాశ్వత పరిష్కరానికి ఈ ప్రాంతాల్లోని సీవరేజ్ లైన్లను సమీపంలోని జోన్-3 ట్రంక్ మెయిన్ కు మళ్ళించడానికి.. ప్రాజెక్టు అధికారులతో సమన్వయం చేస్తూ సీవరేజ్ నెట్వర్క్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, సమీపంలోని హోటళ్లకు సిల్ట్ ఛాంబర్ నిర్మాణానికి నోటీసులు జారీ చేయాలని సూచించారు. అనంతరం లంగర్ హౌజ్, అంబేద్కర్ నగర్ లో తాగునీటి సరఫరాపై స్థానికులతో మాట్లాడిన ఎండీ.. ప్రశాంత్ నగర్ లో కలుషిత నీటి ఫిర్యాదు పరిష్కార పనులను అధికారులతో సమీక్షించారు.

**జోన్-3 పనుల పరిశీలన...**

కోర్ సిటీలో మురుగునీటి వ్యవస్థ ఆధునీకరణకోసం



చేపట్టిన జోన్-3 సీవరేజ్ నెట్వర్క్ ప్రాజెక్ట్ పురోగతిలో ఉన్న పనులను, లంగర్ హౌజ్, టోలీ చౌకి ప్రాంతంలో పరిశీలించారు. లక్ష్మీనగర్ నాలా, ప్రశాంత్ నగర్, హుడా పార్క్ వద్ద నిర్మాణదశలో ఉన్న పనులను టన్నెలింగ్ పనులను పరిశీలించిన ఎండీ.. వీటితోపాటు జీహెచ్ఎంసీ రెయిన్ వాటర్ డ్రయిన్ సైతం ఏకకాలంలో నిర్మించేలాగా జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. పనులు ముగిసిన వెంటనే ఎప్పటికప్పుడు రోడ్డు పునర్నిర్మాణం పనులు చేపట్టాలని, నివాస ప్రాంతాల్లో చేపడుతున్న టన్నెలింగ్ పనులలో సరైన రక్షణ చర్యలు చేపట్టాలని, తగు రీతిలో బారికేటింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. అనంతరం లక్ష్మీ నగర్ నాలా వద్ద జలమండలి ఐఎన్ డీని సందర్శించారు. ఐఎన్ డీ ప్రాంగణంలో చెత్తాచెదారం తొలగించి శుభ్రంగా ఉండేలాగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇక్కడినుంచి అంబర్ పేట్ వరకు వెళ్ళే ఎన్ఎస్ మెయిన్ సీవరేజ్ పైపు లైనును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్ వినోద్ భార్గవ, సీజీఎం ప్రభు, జిఎంలు శ్రీను నాయక్, ఎస్ కుమార్, ఓఅండ్ఎం, ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు



### యూరియా బుకింగ్ యాప్‌కు

# విశేష స్పందన

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24(ప్రభాత ఉదయం)

రైతులకు సత్వరమే ఏరియా అందించేందుకు చేపట్టిన యూరియా బుకింగ్ యాప్కు విశేష స్పందన లభించిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు.రంగారెడ్డి జిల్లాలో ఒకటవ తేదీన ప్రారంభించిన యూరియా బుకింగ్ యాప్ విజయవంతంగా అమలవుతూ రైతుల నుంచి విశేష స్పందన పొందుతోందన్నారు. ఈనెల 1వ తేదీ నుండి 24 వరకు తక్కువ వ్యవధిలోనే మొత్తం 35,290 మంది రైతులు యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకొని 1,17,345 యూరియా సంచులను సక్రమంగా లిఫ్ట్ చేసుకున్నారు. ఇది జిల్లాలో యాప్ పై రైతుల నమ్మకం, చురుకైన వినియోగదారుల కు స్పష్టంగా తెలియజేస్తోంది. యాప్ ద్వారా కలిగిన ముఖ్య ప్రయోజనాలు: ముందస్తు యూరియా బుకింగ్ సౌకర్యం రియల్ టైమ్ స్టాక్ వివరాల పారదర్శకత ఎరువుల దుకాణాల వద్ద క్యూలు తగ్గింపు క్రమబద్ధమైన మరియు సమర్థవంతమైన పంపిణీ వ్యవస్థ ఎరువుల దుర్వినియోగం మళ్లింపుల నివారణ.రైతులు యాప్ ద్వారా ముందుగానే బుకింగ్ చేసుకొని, అందుబాటులో ఉన్న నిల్వల ప్రకారం సులభంగా యూరియా పొందుతున్నారు. మండల వ్యవసాయ అధికారులు, , వ్యవసాయ విస్తరణ అధికారులు,ఎరువుల డీలర్లు , వాలంటీర్ల సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగు తోంది.యూరియా బుకింగ్ యాప్ ద్వారా ఎరువుల సరఫరా వ్యవస్థ మరింత పారదర్శకంగా సమర్థవంతంగా కొనసాగుతుంది.

# సబ్స్క్రిప్షన్ చెల్లించిన వారికే బార్ అసోసియేషన్‌లో ఓటు హక్కు

## అధ్యక్షులు నరసింహులు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24(ప్రభాత ఉదయం)



గద్వాల బార్ అసోసియేషన్ 2026-27 సంవత్సరానికి బార్ అసోసియేషన్ ఎన్నికల కొరకు రాష్ట్ర బార్ కౌన్సిల్ నోటిఫికేషన్ విడుదల చేసిందని బార్ కౌన్సిల్ అధ్యక్షులు కే నరసింహులు తెలిపారు. ఈనెల 25 తేదీనాటికి సభ్యుల లిస్ట్ ను బార్ కౌన్సిల్ కు పంపించవలెను కనుక సభ్యులు పైన తెలిపిన తేది లోగా మంత్లీ సబ్ స్క్రిప్షన్ పూర్తిగా చెల్లించగలరని భారతదేశ అధ్యక్షులు కే నరసింహులు కోరారు. సబ్స్క్రిప్షన్ చెల్లించిన సభ్యులకు మాత్రమే ఓటు హక్కు కల్పించబడుతుందని ఆయన తెలిపారు.

# ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24 ( ప్రభాత ఉదయం)



తల్లి మందలించిందని మనస్తాపం చెందిన ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం రాత్రి కేటిదొడ్డి మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ పి.శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపురం గ్రామానికి చెందిన నర్సింహులు శంకరమ్మ కుమారుడు మహేష్(19) కూలి పని చేస్తున్నాడు. సోమవారం పనికి వెళ్లలేదని తల్లి మందలించింది. దీంతో మనస్తాపానికి గురై మహేష్ మరో గదిలోకి వెళ్లి వెంటిలేటర్ కు తాడు వేసి ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడాడు. తల్లి శంకరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



### జి అభినవ్ రెడ్డి, గాయత్రి దంపతుల కూతురు

# డోలారోహణంలో పాల్గొన్న నాయకులు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24(ప్రభాత ఉదయం)

గద్వాల జోగులాంబ జిల్లా కు చెందిన శ్రీనివాస్ రెడ్డి పుత్రిక గాయత్రి, మహబూనగర్ (మాజీ)పబ్లిక్ ప్రాసిక్యూట్ జి హర్ష వర్ధన్ రెడ్డి కుమారుడు అభినవ్ రెడ్డి లకూతురు డోలారోహరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సీనియర్ నాయకులు మూలమళ్ళ భీమ్ రెడ్డి , రాజవర్ధన్ రెడ్డి, శేఖర్ రెడ్డి , జగదీశ్వర్ రెడ్డి , కొండ సాయిబాబా రెడ్డి, విజయ మనోహర్ రెడ్డి , డోలరొహణ క్రమంలో పాల్గొని ఆశీర్వదించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608